# Phone call between Prime Minister ShriNarendraModi and H.E. (Dr.) Alexander Van der Bellen, Federal President of the Republic of Austria

May 26, 2020

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు రిపబ్లిక్ ఆఫ్ ఆస్ట్రియా దేశాధ్యక్షుడు గౌరవనీయ (డా.) అలెగ్జాండర్ వాన్ డెర్ బెలెన్ మధ్య ఫోన్ కాల్

మే 26, 2020

రిపబ్లిక్ ఆఫ్ ఆస్ట్రియా దేశాధ్యక్షుడు గౌరవనీయ (డా.) అలెగ్జాండర్ వాన్ డెర్ బెలెన్‌తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు టెలిఫోన్‌లో మాట్లాడారు.

ఆంఫన్ తుఫాను కారణంగా భారత్‌లో తీవ్ర నష్టం వాటిల్లడం పట్ల ఆస్ట్రియన్ దేశాధ్యక్షుడు ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్-19 మహమ్మారితో ఆరోగ్యం, ఆర్థిక పరంగా నెలకొన్న ప్రతికూల ప్రభావాలను ఎదుర్కొనే విషయంలో తమ దేశాలు చేపడుతున్న చర్యలపై ఇరు నేతలు అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రస్తుత సవాళ్ల నుంచి బయటపడేందుకు అంతర్జాతీయ సహకారం చాలా ముఖ్యమని వారు అంగీకరించారు.

కోవిడ్ తదనంతర ప్రపంచంలో భారత్-ఆస్ట్రియాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం అలాగే విస్తృతం చేయాలన్న సహకారాత్మక ఆకాంక్షను ఇరు నేతలు ఉద్ఘాటించారు. మౌలికసదుపాయాలు, సాంకేతికత, పరిశోధన మరియు నవకల్పన, ఎస్ఎంఈలు తదితర రంగాల్లో సహకారాన్ని మరింత పెంచుకునేందుకు అవకాశాలు ఉన్నాయని ప్రధాన మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు.

ప్రస్తుత ఆరోగ్య సంక్షోభం నుంచి ప్రపంచం త్వరలోనే బయటపడుతుందన్న ఆశాభావాన్ని నాయకులు వ్యక్తం చేశారు. తద్వారా వాతావరణ పరిస్థితుల వంటి దీర్ఘకాలిక ఆందోళనలపై దృష్టి సారించగలుగుతామని వారు అభిప్రాయపడ్డారు.

**న్యూఢిల్లీ**
**మే 26, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.